
జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్క నాటుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

## మొక్కలతో ఆహ్లాదరకర వాతావరణం

**ఎస్పీ శరత్‌చంద్రపవార్**

మహబూబాబాద్, జూన్ 19 : మొక్కలు నాటడడం వల్ల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రభుత్వం హరిత హారంలో భాగంగా మొక్కలను నాటడంతోపాటు సంరక్షించాలాన్నరు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొక్కలను విరివిగా పెంచకపోతే రానున్న తరాలు ఇబ్బందిపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, సీఐలు సుంకరి రవికుమార్, శ్రీనివాస్, సతీశ్, ఆర్ఐలు పూర్ణచందర్, నర్సయ్య, లాల్‌బాబు, సురేశ్, ఫణిదర్, ఎస్సైలు పాల్గొన్నారు.

### ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్‌కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయన నేరుగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితుల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి, అన్యాయం జరిగిన వారికి వెంటనే న్యాయం చేయాలన్నారు. అలా చేస్తేనే పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని వివరించారు.

# రైతులకు శుభవార్త

- 26 నుంచి రైతుబంధు డబ్బుల విడుదల
- జిల్లాలో 1.85 లక్షల మంది అన్నదాతలకు లబ్ధి
- మొదట ఎకరంలోపు భూమి ఉన్న వారికి పైసలు జమ
- విడుతల వారీగా మిగిలిన రైతులకు..
- అదునుకు డబ్బులు అందుతుండడంతో అన్నదాతల ఆనందం

మహబూబాబాద్, జూన్19 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్ర సర్కారు రైతులకు శుభవార్త చెప్పింది. రైతుబంధు పథకం ద్వారా వానకాలం పంట పెట్టుబడి సాయం ఈ నెల 26 నుంచి రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశించడంతో అధికారులు పంపిణీ ప్రక్రియకు సమాయత్తమవుతున్నారు. ఏటా ప్రభుత్వం రైతులకు వానకాలం పం టకు రూ.5వేలు, యాసంగి పంటకు రూ.5వేల చొప్పున ఎకరాకు రూ.10వేలు ఆర్థిక సాయం అందిస్తున్నది. కాగా, ఈ సీజన్‌లో జిల్లాలో 1.85లక్షల మం ది రైతులు లబ్ధిపొందనుండగా, ఇందులో కొత్తగా 5వేల మంది ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకొని పాస్‌బుక్‌లు తీసుకున్నారు. ఆ రైతుల వివరాలను కూడా వ్యవసాయశాఖ అధికారులు ఆన్‌లైన్‌లో నమో దు చేశారు. గతేడాది వానకాలంలో 1.82 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రూ.198 కోట్లు పెట్టుబడి సాయం అందించింది. కాగా, ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి సీఎం కేసీఆర్ ఈనెల 26 నుంచి పంట పెట్టుబడి ఇస్తామని ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 18 మండలాల పరిధిలో 1.85 లక్షల మంది రైతులు లబ్ధి పొందనుండగా, మొదటి రో జు ఎకరం లోపు ఉన్న రైతులందరికీ పెట్టుబడి డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమవుతాయి. 26 నుంచి వారం రోజుల్లో రైతులందరికీ డబ్బులు జమకానున్నాయి. ఈ ఏడాది కొత్తగా సుమారుగా 5వేల మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వారికి కూడా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని జిల్లా వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఛత్రూనాయక్ తెలిపారు.


దుక్కిదున్నుతున్న రైతు(ఫైల్)

# ఆకుపచ్చ తెలంగాణ కేసీఆర్ ఘనతే..

- స్వరాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెరిగింది
- ప్రజలు బాధ్యతగా మొక్కలు పెంచాలి
- మంత్రి సత్యవతి రాథోడ్
- హరితయజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితోత్సవ వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : తెలంగాణను ఆకుపచ్చగా మార్చేందుకే సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని తీసుకొచ్చారని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నూతన కలెక్టరేట్ ఎదుట రూ.36.5 లక్షలతో నిర్మించిన ఆక్యూపంక్చర్ పార్కును మంత్రి ప్రారంభించి పార్కులో మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ పను ల పురోగతిని ఆర్అండ్‌బీ అధికారులను అడిగి తెలుసుకొని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ అర్బన్ ఎకో పార్కులో హరితోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి హాజరై మొక్కలు నాటి, ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రీన్ కవర్ పెంచేందుకు 2015లో తెలంగాణ హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనేది గతంలో ఒక నినాదంగానే ఉండేదని, తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆచరణలోకి తెచ్చారన్నారు. ప్రజలందరూ మొక్కలను బాధ్యతగా నాటి పెంచేలా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 241 పల్లె ప్రకృతి వనాలు, రెండు అర్బన్ ఫారెస్టు పార్కులు ఏర్పాటు చేసి మియావాకీ పద్ధతి ద్వా రా మొక్కలు నాటి పెంచినట్లు చెప్పారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా రిపోర్టు ప్రకారం 2015 నుంచి 2021 మధ్య రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85 శాతం పెరిగిందని, గ్లోబల్ సిటీగా ఉన్న హైదరాబాద్ నేడు గ్రీన్ సిటీగా రూపొందిందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గడప గడపకూ చేరుతున్నాయన్నారు. పచ్చగా ఉన్న రోడ్లన్నీ తెలంగాణవని, పచ్చదనం లేని రోడ్లన్నీ ఇతర రాష్ట్రాలవని తెలిపారు. చైనా, బ్రెజిల్ తర్వాత పచ్చదనంలో మూడో స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి స్మగ్లింగ్ చేసి తీసుకొస్తున్న కలపను ఇక్కడి అటవీ అధికారులు సాంకేతికతతో పట్టుకుంటున్నారని కొనియాడారు. అడవుల అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. సీఎం కేసీఆర్‌కు భూపాలపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానం ఉందని, కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కాలేజీ త్వరలోనే పూర్తవుతాయని, ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ రాబోతున్నారన్నారు. త్వరలో 3వేల పైచీలుకు పోడుదారులకు 8 వేల ఎకరాల్లో పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పట్టాలు ఇచ్చిన తర్వాత అడవుల జోలికి ఎవ్వరూ వెళ్లొద్దని, ఈ దిశగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. పోడు పట్టాదారులకు రైతుబంధు ఇస్తామని, వ్యవసాయానికి అనుగుణంగా లేని పోడు భూములను గిరి వికాసం పథకం కింద అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తెలిపారు. గృహ లక్ష్మి పథకం కింద రూ.3లక్షలు మహిళల పేరుపై ఇస్తామని, నియోజకవర్గంలో 1,100 మందికి దళిత బంధు ఇవ్వనున్నట్లు చెప్పారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, చిత్రంలో మంత్రి సత్యవతి రాథోడ్, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా

### మొక్కలు నాటి సంరక్షించుదాం

**– ఎమ్మెల్యే *గండ్ర వెంకటరమణారెడ్డి***

బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించుకుందామని, హరితహార యజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. నీళ్లు, చెట్లు ఎక్కడ ఉంటాయో అక్కడ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీని ఏర్పాటు చేసుకొని బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, అటవీ పునరుద్ధరణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని, దీని ఫలితంగా ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా అనే కేంద్ర సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ కవర్ గణనీయంగా పెరిగిందన్నారు. సమైక్య రాష్ట్రంలోజిల్లాలో పులి జాడలు కనపడకపోయేవని, నేడు వన్యప్రాణుల సంఖ్య పెరిగి, అనువైన వాతావరణం ఏర్పడడంతో పెద్ద పులులు జిల్లా అడవుల్లోకి వస్తున్నాయనారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎకో టూరిజానికి అనువైనదని, ఆ దిశగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వేడుకల్లో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, మాజీ ఎంపీ సీతారాంనాయక్, అదనపు కలెక్టర్ దివాకర, ఎస్పీ సురేందర్‌రెడ్డి, డీఎఫ్‌వో లావణ్య, నాబార్డ్ వరంగల్ రీజియన్ సీజీఎం సుశీల చింతల, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ శోభారఘుపతిరావు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మహేందర్ పాల్గొన్నారు.

# సాంకేతికతను వినియోగించుకోవాలి

- కేసులను త్వరగా ఛేదించాలి
- దశాబ్ది ఉత్సవాల్లో పోలీసుల విధులు భేష్
- ఎస్పీ శరత్‌చంద్రపవార్

మహబూబాబాద్, జూన్ 19 : కేసుల ఛేదనలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో క్రైమ్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసుల విధులు భేషుగ్గా ఉన్నాయని అభినందించారు. అలాగే రానున్న ఎన్నికలు సైతం ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు, విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి నిత్యం శిక్షణ తరగతులు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్ కేసులను త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో సీసీ కెమెరాలుంటే ప్రజలకు సరైన రక్షణ ఉంటుందన్నారు. సమీక్షలో డీఎస్పీలు రమణబాబు, రఘు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, అధికారులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★GWMC అప్రూవ్డ్ లే-అవుట్ చింతగట్టు హన్మకొండలో విల్లా ప్లాట్లు 4-BHK డూప్లెక్స్ హౌజ్స్, 3-BHK ఇండిపెండెంట్ హౌజింగ్ ప్రాజెక్ట్‌లో బుకింగ్ ప్రారంభమైనది. సంప్ర: సోమేశ్వర్. సెల్: 8317534874.
NTW-854

కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మబడును
★GWMC పరిధి న్యూవెంచర్ చింతగట్టు, హన్మకొండ. LP No. 414/LO/3006/2023, ఆఫీస్: సుబేదారి, హన్మకొండ. సంప్రదించండి: T. స్వామి. సెల్: 9618331226.
NTW-857

CHANGE OF NAME
★I, Nagaiah Godishala S/o. Uppalaiah Aged 39 Years, Occ: Teacher, Peddamupparam Village, Danthalapally Mandal, Mahabubabad District of Telangana State - 506324., have Changed/ Corrected my name from NAGAIAH GODISHALA to GODISHALA NAGESH for all my records purposes.
NT-2511

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565